# జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

సంపుటి : 11 సంచిక -226 ఆదివారం 9-2-2025 పేజీలు -8 వెల.రూ 3



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపుణ్యం.. సాంస్కృతిక అవగాహన.. మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది జర్నలిస్టు డైరీ దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు - 8790413465





# ఢిల్లీ పీఠంపై కమలదళం

**-ఆప్‌ను ఊడ్చి పారేసిన రాజధాని ఢిల్లీ ప్రజలు**

- ఇక డబుల్ ఇంజిన్ సర్కార్‌కు రంగం సిద్ధం
- జైలుకెళ్లిన ఆప్ నేతలంతా ఓటమి
- పర్వేశ్ సింగ్ వర్మ చేతిలో కేజ్రీవాల్ పరాజయం
- చివరి రౌండులో బయటపడ్డ సిఎం అతిషి
- ఖాతా కూడా తెరవని కాంగ్రెస్ పార్టీ

**న్యూఢిల్లీ,**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయం పాలైంది. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ విరామం తరవాత బిజెపి అక్కడ అధికారం చేపట్టబోతోంది. అవినతిని ఏడ్చేస్తానంటూ గద్దెనెక్కిన -మిగతా 3 లో



## ఆర్థిక మంత్రి నిర్మలతో ఆర్‌బిఐ గవర్నర్ భేటీ

- రూపాయి విలువను నిర్ణయించేది మార్కెట్ శక్తులే
- ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి

**న్యూఢిల్లీ,**

డాలరుతో రూపాయి విలువను మార్కెట్ శక్తులు నిర్ణయిస్తాయని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. దేశీయ కరెన్సీ రూపాయి విలువ క్షీణించడంపై సంజయ్ మల్హోత్రా స్పందించారు. రూపాయి విలువ రోజువారీ మార్పులపై ఆర్‌బీఐ పెద్దగా ఆందళన చెందబోదని తెలిపారు. దీర్ఘకాల, మధ్యస్థ కాలంలో రూపాయి విలువ మార్పుపైనే ఆర్‌బీఐ దృష్టి సారిస్తుందని -మిగతా 3 లో



## ఢిల్లీలో మారోమారు చేతులెత్తేసిన కాంగ్రెస్

- ఒక్కసీటు కూడా గెలవకుండా జీరోకే పరిమితం

**న్యూఢిల్లీ,**

కాంగ్రెస్ మరోసారి ఢిల్లీలో చేతులెత్తేసింది. ఒకప్పుడు ఢిల్లీ కోటను అప్రతిహతంగా ఏలిన హస్తం పార్టీ వరుసగా మూడో సారి కూడా సున్నా సీట్లకే పరిమితమై రిక్త హస్తాలతో మిగిలింది. చివరకు ఢిల్లీలో ఆ పార్టీ ఉనికే ప్రశ్నార్థకంగా మారిపోయింది. పంతాలకు పోయి తాను అవమానం పాలవడమే -మిగతా 3 లో



## ఢిల్లీలో అవినీతి ఆప్‌ను చీపురుతో ఊడ్చేశారు

- అవినీతికి రాజకీయాల్లో తావు లేదని తేల్చారు
- ఢిల్లీ ఫలితాలపై కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు

**కరీంనగర్,**

ఢిల్లీ ప్రజలు చీపురుతో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని , ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. ప్రజాస్వామ్య బద్ధమైన పాలన -మిగతా 3 లో




## ఆప్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి



**ఇది ఢిల్లీ ప్రజలకు ముమ్మాటికీ పండగ రోజే**

- ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్దిలో చూపిస్తాం
- ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ
- జీరోతో పోటీపడ్డ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ
- బిజెపి కార్యాయలంలో విజయోత్సవ సభలో మోడీ

న్యూఢిల్లీ,

ఆప్ నుంచి..కేజీవ్రాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి లభించిందని ప్రధాని మోదీ అన్నారు. ఇది ఢిల్లీ ప్రజలకు పండగ రోజని అన్నారు. ఇంతటి విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్దిలో చూపిస్తామన్నారు. ఢిల్లీలో బీజేపీ విజయం సామాన్యమైనది కాదు.. ఢిల్లీ వికాస్ , విజన్ కోసం ముందుకెళ్తామన్నారు. ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారు. ఢిల్లీ ప్రజల సేవకోసమే బీజేపీ ఉన్నదని అన్నారు. ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయ -మిగతా 3 లో



## కాగజ్‌నగర్‌ను మహారాష్ట్రలో కలపాలా?

- బీజెపి ఎమ్మెల్యే వ్యాఖ్యలు దారుణం
- క్షేత్రస్థాయిలో స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి
- ఆర్ఎస్ ప్రవీణ్ కష్టకాలంలో మనతో కలిశారు
- తెలంగాణ భవన్‌లో కాగజ్‌నగర్ కార్యకర్తల భేటీలో కేటిఆర్

**హైదరాబాద్,**

సిర్పూర్ కాగజ్ నగర్‌ను మహారాష్ట్రలో కలపమని అక్కడి బీజేపీ ఎమ్మెల్యే సోయిలేకుండా మాట్లాడుతున్నాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాగజ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మనసులో ఉన్న మాట తనకు -మిగతా 3 లో



## మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

- పెండింగ్‌లో ఉన్న రూ.408.40 కోట్లు చెల్లించండి
- ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్‌కు భట్టి వినతి

**న్యూఢిల్లీ,**

తెలంగాణ రాష్టానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సప్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. గతంలోనూ ఈ అంశాలకు -మిగతా 3 లో

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫోకస్

**హైదరాబాద్,**

స్థానిక సంస్థల ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. లోకల్ బాడీ ఎన్నికలకు కేడర్‌ను గులాబీ పార్టీ సిద్ధం చేస్తోంది. శనివారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో వికారాబాద్ జిల్లా నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి -మిగతా 3 లో




## ఢిల్లీ ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం

- అవినీతిపై తమ పోరాటం కొనసాగుతుందన్న రాహుల్

**న్యూఢిల్లీ,**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. ప్రజల తీర్పును గౌరవిస్తామని చెప్పారు. ఢిల్లీ ప్రజల హక్కులు,అభివృద్ధి కోసం కాంగ్రెస్ పోరాడుతుందన్నారు. ఢిల్లీ కాలుష్యం,ధరల పెరుగుదల, అవినీతిపై తమ పోరాటం కొనసాగుందని ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, మద్దతుగా -మిగతా 3 లో



# ఢిల్లీ ఫలితాలపై నేతల సానుకూల స్పందన

-ప్రజలు అవినీతిని సహించలేదన్న అమిత్ షా
-ఢిల్లీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న నితిన్ గడ్కరీ
-ఆప్ అవినీతే దానిని ముంచిందన్న కాంగ్రెస్ పార్టీ



**న్యూఢిల్లీ,**
దేశ రాజధాని దిల్లీ లో భాజపా విజయంతో పార్టీ నేతలంతా సంబరాల్లో మునిగిపోయారు. గత 27 ఏళ్లుగా కాంగ్రెస్, ఆప్‌లకు అధికారమిచ్చిన ప్రజలు ఈసారి కాషాయ పార్టీకి పట్టం కట్టారు. ఫలితాలపై భాజపా నేతలతో పాటు ప్రతిపక్ష నేతలు కూడా స్పందించారు. 'తప్పుడు వాగ్దానాలతో తమను మోసం చేయలేరని దిల్లీ ప్రజలు ఓటేసి నిరూపించారని హోంమతం÷-రి అమిత్ షా అన్నారు. కలుషితమైన యమునా, తాగునీటి సమస్య, అస్తవ్యస్తంగా మారిన రోడ్లు, మురుగు కాలువలు, మద్యం దుకాణాలు ఇలా ప్రతి దానికి సమాధానం ఇచ్చారని అన్నారు. దిల్లీలో భాజపా విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు నా అభినందనలు. మహిళల పట్ల గౌరవం, స్వయం ఉపాధికి అవకాశాలు ఇలా
ఎన్నో భాజపా ప్రభుత్వంలోనే సాధ్యం. ప్రధాని మోదీ నేతృత్వంలో ఇప్పుడు ఆదర్శవంతమైన రాజధానిగా రూపుదిద్దుకుంటుందని కేంద్రమంత్రి అమిత్ షా హామీఇచ్చారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించినదాని కన్నా భాజపా భారీ విజయం సాధించిందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ప్రజలు మాపై విశ్వాసం ఉంచారు. దేశ రాజధానికి కాలుష్యం నుంచి విముక్తి కల్పిస్తాం. సుందరమైన నగరంగా తీర్చిదిద్దుతాం
అని స్పష్టం చేశారు. దిల్లీ ప్రజలకు నా ధన్యవాదాలు. ఇది ప్రధాని మోదీ విజయం. ఇప్పుడున్న ఆప్.. 2015 నాటిది కాదని నేను ఆ పార్టీకి రాజీనామా చేసిన సమయంలోనే చెప్పాను. ఇప్పుడు దానికి ప్రజలు సమాధానం ఇచ్చారని భాజపా నేత కైలాశ్ గహ్లోత్ అన్నారు. అవినీతి, కుంభకోణాల పార్టీలను దిల్లీ ప్రజలు తిప్పికొట్టారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ద్వారా అభివృద్ధిని కోరుకున్నారని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అభిప్రాయపడ్డారు. ఇది ఆమ్‌ఆద్మీకి ఎదురుదెబ్బే. కానీ, ప్రజల తీర్పును అంగీకరిస్తున్నాం. వారి అభిప్రాయాన్ని గౌరవిస్తున్నాం. భాజపా నియంతృత్వానికి వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగిస్తాం అని ఢిల్లీ సీఎం ఆతిశీ అన్నారు. ప్రధాని మోదీ విధానాలకు సమర్థన కన్నా.. కేజీవ్రాల్ మోసపూరిత రాజకీయాలకు తిరస్కరణను ఈ ఫలితాలు చాటిచెప్పాయి. కేజీవ్రాల్ హయాంలో జరిగిన వివిధ కుంభకోణాలను కాంగ్రెస్ కూడా ఎత్తిచూపిందని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ అన్నారు. ప్రస్తుత పాలనతో దిల్లీ ప్రజలు విసిగిపోయారు. వారు మార్పు కోరుకున్నారని వయనాడ్ ఎంపి, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ అన్నారు. ఈ ఫలితాలను తాము విశ్లేషించుకుంటామని అన్నారు. మహిళల గౌరవానికి భంగం కలిగించి.. వారిని ఇబ్బందులకు గురి చేసే వాళ్లని భగవంతుడు శిక్షిస్తాడని ఆప్ ఎంపీ స్వాతి మాలీవాల్ అన్నారు.

## ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చావుదెబ్బ

– హరీశ్‌రావు



**హైదరాబాద్,**
ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కొట్టారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు మిగిలిందని విమర్శించారు. మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ ఘోర పరాజయంలో రాహుల్, రేవంత్ రెడ్డి పాత్ర అమోఘమని సెటైర్లు గుప్పించారు. ఇక్కడ హామీలు అమలు చేయకుండా, ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రాన కాంగ్రెస్‌కు ఓట్లు పడతాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ గ్యారెంటీల నిజస్వరూపం దేశవ్యాప్తంగా బట్టబయలైందని ఆక్షేపించారు. ఢిల్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆగమాగం చేసిన కులగణన ఆ పార్టీకి బెడిసికొట్టిందని విమర్శించారు. ఇప్పటికైనా తప్పులు ఒప్పుకొని, ప్రజలకు క్షమాపణ చెప్పి కులగణను మళ్లీ నిర్వహించాలని సూచించారు. అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసిన తర్వాత అప్పుడు ఇతర రాష్ట్రాల్లో రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేసుకోవాలని హితవు పలికారు. లేదంటే రేవంత్ ఎక్కడ అడుగుపెట్టినా ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హరీష్‌రావు హెచ్చరించారు.

## కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేశ్ వర్మ

4,089 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపు



**న్యూఢిల్లీ,**
న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానంలో పర్వేశ్ వర్మ 4,089 ఓట్ల భారీ ఆధిక్యంతో ఆప్ అధినేత, మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించారు. కాగా.. గెలుపు అనంతరం ఆయన ఓ ట్వీట్ చేశారు. హిందీలో 'జైశ్రీరామ్' అని రాసుకొచ్చారు. ప్రస్తుతంపర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ పేరు దేశ వ్యాప్తంగా సంచలనం కావడంతో ఆయన ట్వీట్ కూడా వైరల్ అవుతోంది. ఇదిలా ఉండగా.. పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మను ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి పోటీదారుగా చెబుతున్నారు. ప్రవేశ్ వర్మ 1977 నవంబర్ 7న ఢిల్లీలో జన్మించారు. ఆయన భారతీయ జనతా పార్టీ (బిజెపి) సీనియర్ నాయకుడు, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి దివంగత సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు. అతని తల్లి పేరు రాంప్యారి వర్మ. ప్రవేశ్ వర్మ స్వాతి సింగ్‌ను వివాహం చేసుకున్నారు. ప్రవేశ్ వర్మ తన ప్రాథమిక విద్యను ఢిల్లీ పబ్లిక్ స్కూలలో పూర్తి చేశారు. దీని తరువాత అతను కిరోరి మాల్ కళాశాల నుంచి గ్రాడ్యుయేషన్ డిగ్రీని పొందారు. అంతర్జాతీయ వ్యాపారంలో ఎంబీఏ పూర్తి చేశారు.

## కెకె సర్వే అట్టర్‌ప్లాప్

ఢిల్లీ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు




**న్యూఢిల్లీ,**
తెలుగు రాష్ట్రాల్లో పొలిటికల్ సర్వేల్లో అనూహ్యంగా దూసుకొచ్చిన కేకే సర్వే మరోమారు విఫలం అయ్యింది. ఓటరు నాడి పట్టుకోవడంలో తడబడింది. ఏపీ ఎన్నికల ఫలితాల తర్వాత అతను ఓ ట్రెండ్.. ఎవరూ ఊహించని విధంగా అతను చెప్పినట్లే వైసీపీ సీట్లు రావటం అనేది సంచలనంగా మారింది. ఆ తర్వాత నుంచి కేకే సర్వేపై అంచనాలు భారీగా పెరిగాయి. హర్యానా ఫలితాలు భిన్నంగా వచ్చినా.. మహారాష్ట్రలో మాత్రం అతని ఎగ్జిట్ పోల్ సర్వే నిజం అయ్యింది. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కేకే ఎగ్జిట్ పోల్ కు భిన్నంగా వచ్చాయి. రివర్స్ అయ్యాయి. ఎగ్జిట్ పోల్ లో ఆప్ పార్టీ 44 సీట్లు.. బీజేపీ 26 సీట్లలో విజయం సాధిస్తుందని చెప్పగా.. ఫలితాలు మాత్రం వేరుగా వచ్చాయి. బీజేపీ 48 స్థానాల్లో, ఆప్ 22 సీట్లలో గెలుపొందింది. కేకే ఎగ్జిట్ పోల్ సర్వేకు క్వయిట్ ఆపోజిట్ లో ఎన్నికల ఫలితాలు రావటం విశేషం.ఏడాది కాలంలో కేకే సర్వే ఫలితాలు రెండు రాష్ట్రాల్లో ఆయన చెప్పినట్లు జరిగితే.. మరో రెండు రాష్టాల్లో్ మాత్రం రివర్స్ అయ్యాయి. ఏపీ, మహారాష్ట్ర ఫలితాలు కేకే సర్వే నిజం అయితే.. హర్యానా, ఢిల్లీలో మాత్రం తప్పయ్యాయి. మొత్తానికి ఢిల్లీ ఫలితాలు మాత్రం కేకే సర్వేకు వ్యతిరేకంగా రావటం చర్చనీయాంశం అయ్యింది. కేకే సర్వే 50 శాతం మాత్రమే నిజం.. బొమ్మా బొరుసా అన్నట్లు ఉంటుందని కొందరు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.


# ట్రంప్ ఆదేశాలకు చుక్కెదురు

-ఉద్యోగుల సెలవుపై ఆర్డర్‌కు కోర్టు బ్రేక్



**న్యూయార్క్,**
ప్రపంచంలోని అతిపెద్ద సహాయ సంస్థ అయిన 'అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ' లోని ఉద్యోగులను సెలవుపై పంపిస్తూ అధ్యక్షుడు ట్రంప్ జారీ చేసిన సంగతి ఆదేశాలకు తాజాగా బ్రేక్ పడింది. అమెరికాలోని ఫెడరల్ న్యాయమూర్తి కార్ల్ నికోల్స్ ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ట్రంప్ నిర్ణయంతో విదేశాలలోని యూఎస్‌ఏఐడీ ఉద్యోగులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అసోసియేషన్, అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఉద్యోగులు వాదించారు. ఈ వాదనలతో కోర్టు ఏకీభవించింది. దీంతో ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు జడ్జి పేర్కొన్నారు. అంతేకాక.. ఇప్పటికే సెలవులో ఉన్న యూఎస్‌ఏఐడీ సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు 'యూఎస్‌ఏఐడీని మూసివేయాలి' అంటూ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా రాసుకొచ్చారు. యూఎస్‌ఏఐడీలో 10 వేల మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని సూచిస్తున్నారు. కేవలం 294 మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అందులోభాగంగా 30 రోజుల్లోగా వారంతా ఇళ్లకు తిరిగి వెళ్లాలని ఆదేశించారు. ఆదేశాలకు ముందు ఈ సహాయ సంస్థను తీవ్రవాద ఉన్మాదులు నడుపుతున్నారని, వాళ్లందరినీ వెళ్లగొట్టేస్తానని ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అటు డోజ్ విభాగ సారథి, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా దీనిపై మాట్లాడుతూ.. యూఎస్‌ఏఐడీ నేరగాళ్ల సంస్థ అని ఆరోపించారు. దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికీ, ఆ దేశాల అభివృద్ధికీ, భద్రతకూ నిధులు సమకూర్చడానికీ యూఎస్‌ఏఐడీను నెలకొల్పారు. ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది.


## శంషాబాద్‌లో నాలుగు విమానాల అత్యవసర ల్యాండింగ్



**హైదరాబాద్,**
శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌లో నాలుగు అంతర్జాతీయ విమానాలు ల్యాండింగ్ అయ్యాయి. వాతావరణం అనుకూలించకపోవడంతో వాటిని ఇక్కడే ల్యాండ్ చేశారు. చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో వాతావరణం అనుకూలించకపోవడం కారణంగా అక్కడికి వెళ్లే విమానాలను శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు దారి మళ్లించారు. ఈ క్రమంలో.. సింగపూర్- చెన్నై, చెన్నై-సింగపూర్, లండన్- చెన్నై, ముంబయి-చెన్నై విమానాలను శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో ల్యాండింగ్ చేశారు. ఉదయం 7 గంటల నుండి చెన్నైలో దట్టమైన పొగమంచు కురుస్తోంది. ఈ క్రమంలో చాలా విమానాలను ఇతర ఎయిర్ పోర్టుకు దారి మళ్లించారు అధికారులు. ఈ క్రమంలో వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం చెన్నై విమానాశ్రయంలో ఖతార్ ఎయిర్‌వేస్ కార్గో విమానం ల్యాండింగ్ ప్రయత్నం విఫలం కావడంతో బెంగళూరు ఎయిర్ పోర్టుకు మళ్లించారు. మరోవైపు.. పొగమంచు కారణంగా దృశ్యమానత తక్కువగా ఉందని, రన్‌వేను చూడటం కష్టమవుతుందని చెన్నై విమానాశ్రయ అధికారులు తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా విమానాలను దారి మళ్లించామని చెబుతున్నారు. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి అధికారులు విచారం వ్యక్తం చేశారు.

## 10న చంద్రబాబు అధ్యక్షతన బ్యాంకర్ల సమావేశం

-విజన్ డాక్యుమెంట్ తదితర అంశాలపై చర్చ



**అమరావతి,**
ఏపీ ప్రజలకు ప్రభుత్వ పథకాలు, రుణాలు అందించి వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే ఈ నెల 10వ తేదీన సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం జరుగనున్నది. 229, 230 వ బ్యాంకర్ల సమావేశాలను ఒకేసారి నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా గత ఏడాది అక్టోబరు 17 తేదీన ఎస్ఎల్ బీసీ సమావేశం జరిగింది. ఎల్లుండి జరగబోయే సమావేశంలో వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలు, పీ4 విధానం అమలు అంశాలపై ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. ప్రాథమిక రంగానికి రుణాల వితరణ, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సహకారం, వార్షిక రుణ ప్రణాళికలపై సమీక్ష, 228 వ బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, యాక్షన్ టేకెన్ రిపోర్టు పైన ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. టిడ్కో ఇళ్లు, డ్వాక్రా రుణాలు, ముద్రా రుణాలు, స్టాండప్ ఇండియా, పీఎం స్వానిధి లాంటి కేంద్ర పథకాలపైనా సమీక్షించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ నెట్వర్క్ డిజిటల్ జిల్లాల అంశంపైనా ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర శాఖల మంత్రులు.. ఉన్నతాధికారులు హాజరు కానున్నారు.

# ఢిల్లీ పీఠంపై కమలదళం

(మొదటి తరువాయి)

ఆప్‌ను ప్రజలు ఊడ్చి అవతల పడేశారు. ఈ నెల 5న జరిగిన ఎన్నికలకు సంబంధించి శనివారం ఓట్ల లెక్కింపు జరిగింది. 70 సీట్లకు గాను బిజెపి మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 48 సీట్లలో ఆధిక్యం ప్రదర్శించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలే కౌంటింగ్‌లో కనిపించాయి. కాంగ్రెస్ ఎక్కడా ఖాతా తెరవలేదు. పోటీ బిజెపి, ఆప్ మద్యే జరిగినట్లు ఫలితాలు వెల్లడించాయి. మొత్తంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతోంది. ఫలితాలపై బిజెపి హర్షం వ్యక్తం చేయగా, ప్రజల తీర్పును స్వాగతిస్తున్నట్లు అరవింద్ కేజ్రీవాల్ప్రకటించారు. ఇకపోతే ఫలితాల తీరును గమనిస్తే..ముఖ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఎఫెక్ట్ ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఆప్ కీలక నేతలంతా ఒక్కొక్కరుగా ఓటమి పాలయ్యారు. ఆప్ అధినేత అరవింద్ కేజీ్రవాల్ సహా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సోమనాథ్ భారతి వంటి కీలక నేతలు ఓడిపోయారు. లిక్కర్ స్కామ్‌లో జైలుకెళ్లిని కేజీ్రవాల్, సిసోడియా, సత్యేందర్ జైన్ ఓడిపోవడం గమనార్హం. సాధారణంగా జైలుకు వెళ్లి వచ్చిన ఏ నాయకుడికైనా సానుభూతి వస్తుంది, అయితే ఢిల్లీ ఓటర్లు మాత్రం లిక్కర్ స్కామ్‌లో వీరి హస్తం ఉందని భావించినట్లు ఉన్నారు. అందుకే ముగ్గురిని కూడా చావుదెబ్బ తీశారు. తనను కావాలనే బీజేపీ టార్గెట్ చేస్తోందని కేజీ్రవాల్ పదేపదే ఆరోపించినప్పటికీ ఢిల్లీ ఓటర్లు నమ్మలేదు. లిక్కర్ స్కామ్‌కి తోడు శీష్ మహల్, ప్రభుత్వ వ్యతిరేకత, మధ్య తరగతి వర్గాలు బీజేపీ వైపు వెళ్లడం ఇవన్నీ ఆప్ ఓటమికి కారణమని చెప్పవచ్చు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌ని విచారిస్తున్న సీబీఐ, ఈడీలు ఈ కేసులో ఆప్ నేతల్ని అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన కేజీ్రవాల్ తన పదవికి రాజీనామా చేసి, అతిశీ మార్లెనాకు ఢిల్లీ పగ్గాలు అప్పగించి, అనధికార సీఎంగా పనిచేశారనే వాదనలు ఉన్నాయి. అయితే, తన నిజాయితీని ఢిల్లీ ప్రజలు నమ్ముతారని, మళ్లీ తననే అధికారంలోకి తీసుకువస్తారని కేజీ్రవాల్ భావించారు. తన నిజాయితీకి అసెంబ్లీ ఎన్నికలు రెఫరెండం అని, తనను కాపాడే బాధ్యత ఢిల్లీ ఓటర్లదే అని సెంటిమెంట్ కామెంట్స్ చేశారు. అయినా కూడా జైలుకు వెళ్లి వచ్చిన ముగ్గురు నేతలకు ఓటమి తప్పలేదు. ఇకపోతే కేజ్రీవాల్‌ను మాజీ సిఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడు బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఓడించి సంచలనం సృష్టించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో దిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. ఘన విజయాన్ని అందించారు. కమలదళం హోరులో.. గత మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కొట్టుకుపోయింది. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ (36)ను దాటి 43 స్థానాల్లో విజయం సాధించింది. మరో 5 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. అంటే 48 స్థానాల్లో కమలం హవా కనబర్చింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది. అంతేకాదు.. ఆప్ అధినేత కేజీ్రవాల్ సహా పలువురు పార్టీ పెద్దలకూ ఓటమి తప్పలేదు. ఫలితాల్లో ఆప్ 19 చోట్ల విజయం సాధించింది. మరో 3 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. మొత్తంగా 22 స్థానాలకు పరిమితమైంది. ఇక, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లోనూ ఏ మాత్రం ప్రభావం చూపించలేక పోయింది. కనీసం ఒక్క స్థానంలోనూ ఆధిక్యం సాధించలేకపోయింది. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ కేజీ్రవాల్ న్యూదిల్లీ స్థానం నుంచి ఓటమి చవిచూశారు. భాజపా అభ్యర్థి పర్వేశ్ వర్మ చేతిలో 4,089 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఇదే స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్‌కు 4,568 ఓట్లు రావడం గమనార్హం. దిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా జంగ్‌పురాలో విజయం దక్కలేదు. తన సమీప భాజపా అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో కేవలం 675 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ.. కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆది నుంచి వెనుకంజలో ఉన్న ఆమె చివరి రౌండ్లలో అనూహ్యంగా పుంజుకున్నారు. భాజపా అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆప్ సీనియర్ నేత సత్యేంద్ర జైన్ షాకూరి బస్తీలో ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి కర్నాల్ సింగ్ 20,998 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాష్ స్థానంలో పరాజయం పాలయ్యారు. ఈ స్థానంలో భాజపా నాయకురాలు శిఖా రాయ్ 3,188 ఓట్ల తేడాతో నెగ్గారు. బిజ్వాసన్ నియోజకవర్గం నుంచి భాజపా నేత కైలాశ్ గెహ్లోత్ విజయం సాధించారు. తన సమీప ఆప్ అభ్యర్థి సురేందర్ భరద్వాజ్‌పై 9,833 ఓట్లతో గెలుపొందారు. భాజపా నేత అర్విందర్ సింగ్ లవ్లీ గాంధీ నగర్‌లో విజయం సాధించారు. ఆప్ అభ్యర్థిపై 12,748 ఓట్ల మెజార్టీతో నెగ్గారు.

## కాగజ్‌నగర్‌ను మహారాష్ట్రలో కలపాలా?

(మొదటి తరువాయి)

అర్థమైందని.. ఇదే విషయాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకతను ఉపయోగించుకొని వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్న మనపార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి.. తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శనివారం జరిగిన సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం కోసం 400 కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చిన పార్టీ కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. అధికారం లేకున్నా.. అర్ధ రూపాయి డబ్బులు ఇవ్వకున్నా.. కేసీఆర్ మీద ప్రేమతో 400 కిలోమీటర్లు ప్రయాణించి హైదరాబాద్ వచ్చిన ప్రతి ఒక్క సోదర సోదరీమణునికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలుగుతామని అన్నారు. అందరికీ వెలుగునిచ్చే సూర్యుడు కూడా అప్పుడప్పుడు మబ్బుల చాటుకు వెళ్లొస్తాడని.. అలాగే కేసీఆర్ కూడా ప్రజల ఆశీర్వాదంతో తిరిగి అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. 2009లో శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా పది సీట్లు మాత్రమే గెలిచినా సిర్పూర్ కాగజ్ నగర్ లో కూడా గులాబీ జెండా ఎగిరిందని అన్నారు. కాగజ్ నగర్ లో ఉన్న ప్రత్యేకమైన ప్రేమతో అక్కడ ఉన్న ఏకైక పరిశ్రమ కాగజ్‌నగర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేశానని చెప్పారు. పేపర్ మిల్లును ఓపెన్ చేసేందుకు ముంబై, కలకత్తా వంటి అనేక ప్రాంతాల్లో పర్యటించి అనేక కంపెనీలను కలిసి జేకేతో మాట్లాడి పేపర్ మిల్లును తిరిగి ఓపెన్ చేయించానని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న మన పార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి.. తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ గారి ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ఇచ్చిన అనేక అవకాశాలను, పదవులను వదులుకొని బహుజన అభివృద్ధి కోసం మన పార్టీలో ఆయన చేరారని పేర్కొన్నారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మారని అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్ నగర్ కార్యకర్తలు పనిచేసి అద్భుతమైన ఫలితాలను సాధించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## ఆప్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి

(మొదటి తరువాయి)

ఢంకా మోగించిన విషయం తెలిసిందే. మొత్తం70 కి పైగా అసెంబ్లీ స్థానాలకు బీజేపీ48 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. మ్యాజిక్ ఫిగర్ ను దాటి 27 ఏళ్ల తర్వాత అధికారం చేపట్టబోతుంది. బిజెపి కార్యాలయంలో జరిగిన విజయోత్సాహ సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు అమిత్ షా, నడ్డాలు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే ఢిల్లీ నేతలు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..ఆప్ అరాచకాలు.. ఆడంబరాలకు ఇది అంతం అన్నారు.. మూడో సారి లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించాం. మోదీ గ్యారంటీలను ఢిల్లీ ప్రజలు నమ్మారు.. షార్ట్ కట్ రాజకీయాలకు షాకిచ్చి ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. దిల్లీలో విజయం సామాన్య విజయం కాదు. వికసిత్ రాజధానిగా మార్చే అవకాశం మాకు ఇచ్చారు. దిల్లీని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటాం. మా పార్టీపై నమ్మకం ఉంచిన దిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు. దిల్లీ ప్రజలు చూపించిన ప్రేమను అనేక రెట్లు పెంచి తిరిగిస్తాం. పదేళ్ల కష్టాలు, సమస్యల నుంచి దిల్లీకి విముక్తి లభించింది. పదేళ్లపాటు దిల్లీని అహంకారంతో పరిపాలించారని అన్నారు. ఇక నుంచి దిల్లీలో వికాస్, విజన్, విశ్వాస్ నినాదాలతో పరిపాలన. దిల్లీ విజయానికి కష్టపడిన కార్యకర్తలకు అభినందనలు. నిజమైన విజేతలు దిల్లీ ప్రజలే. అడ్డదారుల్లో వచ్చిన వారికి ప్రజలు షాక్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా 3 సార్లు మొత్తం సీట్లు మాకే ఇచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కారుపై ఇక్కడి ప్రజలు నమ్మకం ఉంచారు. హరియాణా, మహారాష్ట్రలో కూడా గొప్ప విజయం సాధించాం అన్నారు. దిల్లీ మామూలు నగరం కాదు.. మినీ భారత్. దిల్లీలో గెలిచామంటే దేశమంతా భాజపాను దీవించినట్లే. దిల్లీ అభివృద్ధికి నాది గ్యారెంటీ. మెట్రో పనులు ముందుకెళ్లకుండా ఆప్ నేతలు అడ్డుకున్నారు. ఆయుష్మాన్ భారత్ లాభం దిల్లీ ప్రజలకు దక్కకుండా చేశారు. దిల్లీలో అభివృద్ధికి ఎవరు అడ్డ పడుతున్నారో ప్రజలు గ్రహించారు. అన్నీ ఆలోచించే ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకున్నారు. దిల్లీ అభివృద్ధి కోసం పగలు, రాత్రి పనిచేస్తాం. పూర్వాంచల్ ప్రజల ప్రేమ, విశ్వాసం ఎప్పటికీ మరిచిపోలేం. ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చు. మన పనితీరు చూసే అనేక రాష్ట్రాల్లో మళ్లీ మనకే అధికారం కట్టబెట్టారు. హరియాణాలో సుపరిపాలనకు నాంది పలికాం. మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలా అండగా ఉన్నాం. ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారు. సుపరిపాలన ఫలాలు పేదలు, మధ్యతరగతి ప్రజలకు దక్కాయి. దిల్లీ మెట్రోను మొట్టమొదట మేమే ప్రారంభించాం. అనేక నగరాల్లో విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తున్నాం. దిల్లీని వాయుకాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పీడిస్తున్నాయి. దిల్లీని సరికొత్త ఆధునిక నగరంగా మారుస్తాం‘ అని మోదీ హమీ ఇచ్చారు. ఇక కాంగ్రెస్ జీరోతో పోటీ పడిందని ఎద్దేవా చేశారు.

## మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

(మొదటి తరువాయి)

సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది. వివిధ కార్పొరేషన్ల ఋణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ.208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ÷నాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ÷నాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు రావాల్సిన మొత్తానికి సంబంధించిన అంశంపైనా చర్చ సాగింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటును సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

## ఆర్థిక మంత్రి నిర్మలతో ఆర్‌బిఐ గవర్నర్ భేటీ

(మొదటి తరువాయి)

చెప్పారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. డాలరుతో రూపాయి మారకం విలువ 87.50గా ఉంది. ఆర్‌బీఐ తాజాగా 25 బేసిస్ పాయింట్ల మేర రెపోరేటును సవరించిన నేపథ్యంలో 9 పైసలు మేర బలపడింది. ఈ నేపథ్యంలో మీడియా ప్రతినిధుల నుంచి రూపాయి పతనంపై ప్రశ్న ఎదురవ్వగా.. ఆర్‌బీఐ గవర్నర్ స్పందించారు. ‘రూపాయి విషయంలో ఆర్‌బీఐ వైఖరిలో ఎలాంటి మార్పు లేదు. రూపాయి విలువ స్థాయిని గానీ, ఒక బ్యాండ్‌ను గానీ మేం చూడబోం. ఎప్పుడైన భారీ స్థాయిలో ఒడుదొడుకులు ఎదుర్కొంటే జోక్యం చేసుకుంటాం. రోజువారీ విలువ తగ్గడం, పెరగడం గురించి పట్టించుకోం‘ అని గవర్నర్ పేర్కొన్నారు. రూపాయి విలువ 5 శాతం క్షీణిస్తే దేశీయంగా ద్రవ్యోల్బణం 30-35 బేసిస్ పాయింట్ల మేర ప్రభావం పడుతుందని మల్హోత్రా చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి, వృద్ధి ద్రవ్యోల్బణ అంచనాలను రూపొందించినప్పుడు ప్రస్తుత డాలరు- రూపాయి విలువను పరిగణనలోకి తీసుకున్నామన్నారు. అంతర్జాతీయ పరిణామాల వల్లే రూపాయి వల్లే రూపాయి విలువ క్షీణిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై చేస్తున్న ప్రకటనలు ఇందుకు కారణమవుతున్నాయని చెప్పారు. త్వరలోనే దీనికో పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇది దేశీయంగా ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడానికి దోహదపడుతుందన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచేందుకు చాలా అస్త్రాలు తమ వద్ద ఉన్నాయని, అవసరం అయినప్పుడు వినియోగిస్తామన్నారు.

## ఢిల్లీలో అవినీతి ఆప్‌ను చీపురుతో ఊడ్చేశారు

(మొదటి తరువాయి)

ఢిల్లీ ప్రజలు కోరుకున్నారని చెప్పారు. ఇక తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలవబోతున్నామని అన్నారు. తెలంగాణలో రాబోయేది బిజెపి అధికారమేనని అన్నారు. శనివారం కరీంనగర్‌లో బీజేపీ పట్టభద్రుల సంకల్పయాత్ర జరిగింది. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఈ యాత్రలో పాల్గొన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు తమకు వద్దని ప్రజలు అనుకున్నారని బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని ముందు నుంచి ఊహించిందేనని అన్నారు. మేధావివర్గం అంతా బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మేధావివర్గం, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. శాసనసభలో ప్రజా సమస్యలపై ప్రశ్నించేది బీజేపీ ఒక్కటేనని బండి సంజయ్ పేర్కొన్నారు.

## ఢిల్లీలో మారోమారు చేతులెత్తేసిన కాంగ్రెస్

(మొదటి తరువాయి)

కాకుండా ఆప్ పార్టీకి కూడా కష్టాలు తెచ్చిపెట్టింది. 2008లో చివరిసారిగా ఢిల్లీలో అధికారం సాధించిన కాంగ్రెస్ ఆ తర్వాత క్రమంగా బలహీన పడింది. వ్యూహాత్మకంగా కాంగ్రెస్ చేసిన తప్పులు ఆ పార్టీతో పాటు ఆప్‌ను కూడా ఢిల్లీ ఎన్నికల్లో దెబ్బకొట్టాయి. ఇండియా కూటమిలో భాగస్వాములైన కాంగ్రెస్, ఆప్ పార్టీల మధ్యన కొరవడిన సమన్వయం బీజేపీకి కలిసి వచ్చింది. ఇన్నాళ్లూ ఆప్‌తో కలిసి బీజేపీని తిట్టిన కాంగ్రెస్, ఢిల్లీ ఎన్నికలకు వచ్చే సరికి ఆప్‌ను కూడా తీవ్రంగా విమర్శించింది. ఆ ద్వంద్వ నీతిని చాలా మంది హర్షించలేదు. అలాగే ఎన్నికల్లో నడిపించే నాయకుడు కూడా లేకుండా పోవడంతో కాంగ్రెస్ నామమాత్రపు పార్టీగా మిగిలిపోయింది. ఢిల్లీ పీఠాన్ని 1998లో గెలుచుకున్న కాంగ్రెస్ వరుస విజయాలు సాధించి తనకు ఎదురు లేదనిపించుకుంది. షీలా దీక్షిత్ నాయకత్వంలో 1998, 2003, 2008 ఎన్నికల్లో వరుస విజయాలు సాధించింది. అయితే ఆ తర్వాత ఢిల్లీలో పరిస్థితి మారింది. 2012లో దేశ రాజధానిలో జరిగిన నిర్భయ ఘటన దేశం మొత్తాన్ని ఉలిక్కి పడేలా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతకు కారణమైంది. ఆ తర్వాత అన్నా హజారే, అరవింద్ కేజ్రివాల్ అవినీతిపై చేసిన వ్యతిరేక పోరాటం ఢిల్లీలోనే కాదు, దేశం మొత్తం మీద కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించింది. అప్పట్నుంచి ఢిల్లీలో కాంగ్రెస్ కోలుకోలేకపోయింది. 2013లో ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావం కాంగ్రెస్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టింది. 2013 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్ బ్యాంక్ చాలా వరకు ఆప్ వైపు మొగ్గింది. దీంతో కాంగ్రెస్ కేవలం 8 సీట్లకే పరిమితమైంది. ఇక, 2015 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆ ఎనిమిది స్థానాలను కూడా కోల్పోయి చేతులెత్తేసింది. అప్పట్నుంచి వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా సాధించలేక చతికిలపడింది. బీజేపీ విధానాలు, సిద్ధాంతాలు నచ్చని వారు ఇంతకు ముందు కాంగ్రెస్ వైపు ఉండేవారు. ఆప్ వచ్చిన తర్వాత ఢిల్లీ, సరిహద్దు రాష్ట్రాల్లో కాంగ్రెస్ మసకబారడం మొదలైంది. కాంగ్రెస్ సాంప్రదాయ ఓటు బ్యాంక్ ఆప్ వైపు మళ్లిపోయింది. అప్పట్నుంచి కాంగ్రెస్‌కు ఢిల్లీలో సరైన నాయకుడే లేకుండాపోయాడు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫోకస్

(మొదటి తరువాయి)

కల్వకుంట్ల తారక రామారావు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలపై కేడర్‌కు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలని గులాబీ పార్టీ పట్టుదలతో ఉంది. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా బీఆర్ఎస్ ఉంది. ఈ నేపథ్యంలో గ్రామాలను ప్రభావితం చేసే స్థానిక సంస్థల ఎన్నికలపై కారు పార్టీ దృష్టి సారించింది. మాజీమంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బీసీ నేతల సమావేశం ఆదివారం జరగనుంది. ఆదివారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో ఈ సమావేశం నిర్వహించనున్నారు. బీసీల కులగణనతోపాటు ప్రస్తుత రాజకీయాలపై బీఆర్ఎస్ తరఫున కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉంది.

## ఢిల్లీ ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం

(మొదటి తరువాయి)

నిలిచిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. 70 అసెంబ్లీ సీట్లున్న ఢిల్లీలో బీజేపీ 48 సీట్లు గెలుచుకోగా.. ఆప్ 22 స్థానాలతో సరిపెట్టుకుంది. కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవలేదు. కాంగ్రెస్ వరుసగా 2015, 2020 , 2025లో జరిగిన మూడు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేదు. ఢిల్లీలో ఆప్,కాంగ్రెస్ విడిగా పోటీచేయడం వల్లే ప్రతిపక్షాల ఓట్లు చీలి బీజేపీ గెలిచిందనే చర్చ కూడా జరుగుతోంది. 11 స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల ఆధిక్యం కంటే కాంగ్రెస్ అభ్యర్థులకు ఎక్కువ ఓట్లు వచ్చాయి. దీన్ని బట్టి రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తే ఫలితం బీజేపీకి వ్యతిరేకంగా ఉండేదనే వాదన వినిపిస్తోంది.

## సంపాదకీయం

# ఇది అవమానమే!

కరడుగట్టిన నేరస్తుల్లా చేతులు, కాళ్లకు సంకెళ్లు.. సరుకుల రవాణా చేసే సైనిక విమానాల్లో కుక్కేసిన మూటల్లా సుమారు ముప్పై గంటలకు పైగా ప్రయాణం.. ఇది మన దేశ వలసదారుల తరలింపుపై అమెరికా అమానుష వైఖరి. ఒక వైపు భారత్‌తో తమకు స్నేహ సంబంధాలున్నాయని చెబుతూనే మనవారిని అవమానకరంగా, అమానవీయంగా మన దేశానికి పంపింది. అయినా 'మేరా భారత్ మహాన్' అని ఉపన్యాసాలు దంచే మోడీ గొంతు మాత్రం కనీసంగా కూడా పెగల్లేదు. పైగా, అక్రమ వలసలు కాబట్టి ఈ గెంటివేతను సగౌరవంగా స్వాగతిస్తున్నట్టు విదేశాంగ మంత్రి జైశంకర్ ఘనంగా పార్లమెంట్‌లోనే ప్రకటించారు. అమెరికా అమానవీయ వైఖరికి నిరసనగా ప్రతిపక్షాలు పార్లమెంటును స్తంభింపచేయడం భారత ప్రజల మనోభావాల వ్యక్తీకరణే! ట్రంప్ తన తలతిక్క నిర్ణయాలతో మన దేశ ప్రయోజనాలకు చిల్లు పెడుతున్నా సరే, చిన్నపాటి స్పందన కూడా చూపనిది మన ప్రధాని మోడీనే. అనేక దేశాలు వలసదారులైన తమ ప్రజల పట్ల అమెరికా అమానుష చర్యల్ని వ్యతిరేకించాయి. కానీ మన "విశ్వగురు" మాత్రం ఆ సాహసం చేయలేకపోయారు. కొలంబియా లాంటి దేశాలకు ఉన్న తెగువ, ధైర్యం కూడా మన ప్రధానికి లేవా? ప్రశ్నించడం చేతకాదా? అన్న సందేహాలు కలుగుతున్నాయి.

అమెరికా అధ్యక్షుడి ఆలోచనలు, నిర్ణయాలు, చర్యలు అనాగరికం అనడానికి ఇదొక ఉదాహరణ మాత్రమే. ట్రంప్ నిర్ణయాలు ఆ దేశాన్ని గొప్పగా మారుస్తాయో లేదో గానీ ఇతర దేశాల రాజకీయ, ఆర్థిక, భౌగోళిక స్థితుల్ని తలకిందులు చేస్తున్నాయి. ఆ దేశం ఎదుర్కొంటున్న సమస్యపై అధ్యక్షుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపడం. ఒకప్పుడు వలసల్ని ప్రోత్సహించడం ద్వారా ప్రపంచ ఆర్థిక శక్తిగా మారిన దేశం అది. నేడు అదే వలసల్ని అరికట్టాలని అనుకోవడం కేవలం వారి స్వార్థమే. అక్రమంగా వచ్చిన వాళ్ళని ఆపడం, వెనక్కి పంపించడంలో ఎవరికీ ఆక్షేపణ, అభ్యంతరం ఉండనక్కర లేదు. కానీ వారిని పంపిన తీరే అమానవీయం. తాము కఠినంగా ఉన్నామని చెప్పుకోడానికి ఇంత తీవ్రంగా వ్యవహరించనక్కరలేదు. మన దేశం ఈ విషయమై అభ్యంతరం వెలిబుచ్చి, వారిని ఉన్నంతలో మర్యాదగా తీసుకురావడానికి కృషి చెయ్యాల్సింది. ఆ దిశగా మన ప్రభుత్వం ఆలోచన కూడా చేయకపోవడం శోచనీయం.

మొన్న బుధవారం అమృత్‌సర్‌కు తిరిగొచ్చిన వారందరూ మెరుగైన ఉపాధికోసం అమెరికా బాటపట్టినవాళ్లే. ఆస్తులు తాకట్టుపెట్టి, అందిన చోటల్లా అప్పులు చేసి ఏజెంట్లకు డబ్బులు ధారపోసి మరీ అక్కడికి వెళ్లారు. అలా ఏ దేశంలోకైనా దొడ్డిదారిలో ప్రవేశించడం సమర్థనీయం కాదు. అలాంటి వారిని తిప్పి పంపడంలో కర్కశత్వం ప్రదర్శించడమూ సమంజసం కాదు. యుద్ధఖైదీల పట్ల కూడా అమానుషంగా వ్యవహరించరాదన్నది నాగరిక ప్రపంచ కట్టుబాటు. ఈ కట్టుబాట్ల సంగతి అటుంచితే కనీస మానవత్వం కూడా చూపించని ట్రంప్ సర్కారు పోకడలు గర్హనీయమైనవి! స్వదేశీ దోపిడీ ప్రభుత్వ విధానాలపై ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం పోరాడడానికి బదులు విదేశీ వ్యామోహంతో లక్షలాది మంది విద్యాధిక యువతీ యువకులు అమెరికా, యూరోప్, కెనడా, ఆస్ట్రేలియా వంటి సుదూర దేశాలకు వెళ్లడం తెలిసిందే. దేశం విడిచి వెళ్ళడానికి ప్రధాన కారణం కుహనా స్వదేశీ పాలక వర్గాల విధానాలే! అలా వెళ్లిన మన యువతకు పరాయి నేలపై ఎన్ని అవమానాలో, ఎన్నెన్ని పరాభవాలో! నేడు ట్రంప్ అధికారానికి రావడంతో అవి పరాకాష్టకు చేరాయి. అక్రమ వలసదార్ల వల్ల అమెరికన్ కార్పొరేట్లు ఇన్నాళ్లు భారీ లాభాలు గడించారు. వారి రంగు నలుపైనా, చట్టం అక్రమ వలసదార్లని చెప్పినా, వారి సాంకేతిక నైపుణ్యం అమెరికన్ కార్పొరేట్లకి అంటరానిది కాదు. ట్రంప్ సర్కార్ వచ్చాక మన వాళ్ళను క్రిమినల్స్ లా వేటాడి నిర్బంధించింది. సంకెళ్ళతో అమెరికా సైనిక విమానాల్లో కుక్కి అమృత్‌సర్‌లో పడదోసి వెళ్ళింది. అది ఆ 104 మందిని కాదు, 140 కోట్ల భారత ప్రజల్ని అవమానించడమే.

మోడీ, బీజేపీ వల్లె వేస్తున్న 'వికసిత భారత్'లో నిరుద్యోగం భయంకర స్థాయికి చేరుకుంది. ప్రధాని అభ్యర్థిగా 2014 ఎన్నికల్లో యువతకు మోడీ ఇచ్చిన ప్రధాన హామీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు. ఇప్పటి వరకు ఒక్క కొత్త ఉద్యోగం కూడా ఇవ్వలేదు. ఇచ్చి ఉంటే నిరుద్యోగిత ఎందుకు కట్టలు తెంచుకుంటుంది? స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా నినాదాలు గాలిలో కలిశాయి. చివరికి ఎక్కడిదాకా వచ్చిందంటే, విధిలేక వీధుల వెంట పకోడీలు అమ్ముకునే పని కూడా ఉపాధి, ఉద్యోగం కిందికే వస్తుందనే స్థాయికి ప్రధాని భాష్యాలు చెప్తున్నారు. దేశాన్ని ముందుకు నడిపించాల్సిన యువత ఉపాధి లేక నిరాశ నిస్పృహలతో బలవన్మరణాలకు పాల్పడుతున్న ఘటనలనేకం. బీజేపీ ప్రచారం చేసుకునే 'అచ్చేదిన్' వచ్చి ఉంటే ఇంత మంది యువత విదేశాలకు సక్రమంగానో, దొడ్డి దారినో వెళ్లాల్సిన పరిస్థితి వచ్చేది కాదు కదా? ఈ తర్కాన్ని యువత గ్రహించాలి.

# కేజ్రీవాల్ పతనం ఓ గుణపాఠం



రాజకీయాల్లో అవినీతిని ఊడ్చేస్తానంటూ ప్రగల్భాలు పలికి ..రాజకీయంగా అందలం ఎక్కి..అవినీతిని కేరాఫ్ అడ్రస్‌గా మార్చుకున్న ఆప్ పార్టీని ఢిల్లీ ప్రజలే ఊడ్చి పడేశారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన కేజ్రీవాల్ కేవలం ప్రధాని పీఠంపై కన్నేసి ఎప్పుడైతే రాజకీయాలు మొదలు పెట్టారో అప్పుడే ఆయన పతనం ప్రారంభం అయ్యిందని చెప్పాలి. అవినీతి వ్యతిరేక రాజకీయాలు కొనసాగించివుంటు కేజ్రీవాల్ రాజకీయాల్లో వజ్రంలా నిలిచేవారు. దేశ ప్రధాని పదవి కోరుకోకుండానే వచ్చేది. రాజకీయాలకు చుక్కానిగా ఉండేవారు. కానీ ఆయన ఢిల్లీలో పాగా వేయడంతోనే ఇక తనకు ఎదురులేదన్న రీతిలో అవినీతి పంకిలంలో కూరుకు పోయారు. ఆయన మంత్రులు, అనుచరులు, ఎమ్మెల్యేలు అంతా అందులో దిగబడ్డారు. యధారాజా తథా ప్రజా..అన్న సామెతలాగా ఆయనలాగే ఆయన అనుచరగణం రాజకీయాలు నడిపింది. అవినీతి అన్నది అగ్నికణం లాంటిది. దానిని పట్టుకుని సాగాలంటే ధైర్యం కావాలి. కానీ కేజ్రీవాల్ అలాంటి ప్రయత్నాలు చేయలేదు. అందుకే పదేళ్లుగా అందలమెక్కించిన ఢిల్లీ ప్రజలు విసుగుచెంది ఊడ్చేశారు. అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరిన కేజ్రీవాల్ ఓటమిని ఇప్పుడు హజారేనే అభినందించే పరిస్థితి వచ్చింది. అవినీతికి దూరంగా ఉండాలని ఆయన పదేపదే హెచ్చరించినా కేజ్రీవాల్ పెడచెవిన పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలకు తానొక బ్రాండ్ అని ప్రచారం చేసుకున్న కేజ్రీవాల్ దానికి కట్టుబడి ఉండలేదు. అనేక అవినీతి కేసుల్లో తానూ, తన అనుయాయులు ఇక్కుకుని విలవిల్లాడుతూ..కేవలంమోడీని చూపి రాజకీయం చేశారు. అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకుని పట్టుతప్పారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారని తెలుసుకున్న ప్రజలు ఇప్పుడు ఊడ్చేశారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావానికి దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు సంచలనంగా మారిన ఆప్ ఇప్పుడు అడ్రస్ గల్లంతయ్యిందనే చెప్పాలి. ఈ ఎన్నికల్లో బిజెపి బాగా కష్టపడి పనిచేసిందనే కన్నా, ఆప్ తన సైద్ధాంతికత నుంచి తప్పుకోవడమే ఓటమికి కారనమని చెప్పుకోవాలి. ప్రజలకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్, ఉచిత విద్య లాంటి నినాదాలతో మార్మోగించిన కేజ్రీవాల్ అసలు సమస్యలు పక్కన పెట్టారు. ఢిల్లీ వాతావరణ కాలుష్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మంచినీటి సరఫరాకు కారణమైన యమునా నది కాలుష్యం గురించి మాట్లాడలేదు. మోడీని, బిజెపిని విమర్శించడమే రాజకీయంగా ముందుకు సాగారు. అందుకే పదేళ్లుగా అధికారంలో ఉన్నా..లాభం లేకుండా పోయిందని ప్రజలు ఆలోచించారు. చివరకు కేజ్రీవాల్‌ను కూడా ఓడించేలా చేశారు. సిఎం అతిశీని కూడా ఓడించారు. రాజకీయాల్లో హీరియిజం ఉండాలి. శత్రువును ఎదుర్కొనే ధైర్యం ప్రదర్శించాలి. కానీ అలాంటివేవీ కేజ్రీవాల్ చేయలేదు. రాజకీయాల్లో అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకున్న ఆప్ అనతి కాలంలోనే అవినీతి పార్టీగా ముద్ర వేసుకుంది. ఈ క్రమంలో ఢిల్లీలో ఓటమి అన్నది కేజ్రీవాల్ స్వయంకృతం. నిజాయితీగా ఢిల్లీలో పాలన చేసివుంటే ఆయన ప్రతిభ ఇనుమడించేది. ప్రజలు ఆదరించేవారు. కానీ అది వదిలిపెట్టి దేశమంతా తిరిగి, తానే ప్రధాని కావాలన్న దురాలోచనలో రాజకీయాలు చేసి చతికిలపడ్డ తీరు..భారత రాజకీయాల్లో ఓ గుణపాఠం లాంటివి. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో కలసి అవినీతి స్కామ్‌లో ఇరుక్కోవడం ఆయన పతనానికి నాంది పలికింది. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇవన్నీ గమనిస్తూ వచ్చిన ప్రజలు రాజకీయాల్లో అబద్దాలుచెప్పే వ్యక్తిగా గుర్తించారు. అబద్దాలుచెప్పేవారిని ప్రజలు పెద్దగా పట్టించుకోరు. కానీ నిజాయితీగా ఉంటానంటూ అబద్దాలుచెబితే మాత్రం సహించరు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా.. అవినీతి లేనిదే కేసులు చుట్టుకోవు. మోడీని నిందించినంత మాత్రాన తన అవినీతిని కప్పిపుచ్చు కోలేరు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కూడా గుణపాఠం లాంటివే. తన రాజకీయ ధోరణిని కాంగ్రెస్ మార్చుకోవాల్సి ఉంది. కుటుంబ రాజకీయాలు చేసినా, ప్రజాస్వామ్య బద్దంగా నడుచుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు ఇకముందు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలతో దేశ ప్రధాని కావడమే లక్ష్యమన్న రీతిలో ముందుకు సాగారు. పరమపద సోపాన పటంలో పెద్దపాము మింగితే పడ్డట్లుగా కిందపడ్డారు. ఇప్పుడు ఆయన అవినీతి వ్యతిరేక మాటలు చెబితే ఇక ప్రజలు నమ్మరు. ఏం చెబితే , ఏం చేస్తే రాకీయంగా ఎదుగగలమో కొత్తగా ఆలోచించాలి. అవినీతికి సంబంధించి మాట్లాడితే ప్రజలు ఛీత్కరించే పరిస్థితి వచ్చింది. దీంతో ఇప్పుడు కేజ్రీవాల్ పతనం కూడా ఓ రాజకీయ గుణపాఠంగా చూడాలి.

# దళిత, బహుజన బంధువు రేవంత్



కులగణనను రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా చేసింది. మొదటగా 2024 నవంబర్ 6 నుంచి 8 వరకు తెలంగాణలోని ప్రతి ఇంటికీ స్టిక్కరింగ్ చేసింది. నవంబర్ 9న ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కుల సర్వే గవర్నర్ ప్రారంభించారు. సర్వే పూర్తికి 50 రోజులు పట్టింది. 1,15,71,457 కుటుంబాలను లిస్ట్ చేస్తే, 1,12,15,134 కుటుంబాలు సర్వేలో పాల్గొన్నాయి, 3,56,323 కుటుంబాలు సర్వేకు దూరంగా ఉన్నాయి. జనాభా ప్రకారం సర్వేలో పాల్గొన్నవారు 3,54,77,554 మంది ఉంటే.. బీసీలు 1,64,09,179 (46.25 శాతం), ఎస్సీలు 61,84,319 (17.43 శాతం), ఎస్టీలు 37,05,929 (10.45 శాతం), ముస్లిం మైనార్టీ బీసీలు 35,76,588 (10.08 శాతం), ముస్లిం మైనార్టీ ఓసీలు 8,80,424 (2.48 శాతం), ఓసీలు 47,21,115 (13.31 శాతం). ఇందులో బీసీలు, బీసీ మైనార్టీలు కేటగిరీల వారీగా %ూ% నుంచి %జు% వరకు కలిసి 1,99,85,767 (56.33 శాతం) మంది ఉన్నారు. ఇక ఓసీలు, మైనార్టీ ఓసీలు కలిసి 56,01,539 (15.79 శాతం) మంది. ఒకసారి 2014లో చేసిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కలు కూడా పరిశీలిస్తే.. బీసీలు 1,85,61,856 (51 శాతం) మంది, ఎస్సీలు 63,60,158 (18 శాతం) మంది, ఎస్టీలు 36,02,888 (10 శాతం) మంది, ఓసీలు 78,12,858 (21 శాతం) మంది ఉన్నారు. దీన్నిబట్టి, 2014లో ఓసీ జనాభాను పెంచి బీసీ జనాభాను కేసీఆర్ సర్కార్ తగ్గించే ప్రయత్నం చేసిందని స్పష్టంగా అర్థమవుతుంది. రేవంత్‌రెడ్డి పాలనలో పారదర్శకంగా కులగణన చేస్తే, గతంలో పెద్దపెద్ద మాటలు చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసినవాళ్లు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేయడం సిగ్గుచేటు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలన్న ఆశయంతో బీసీ కమిషన్, బీసీ డెడికేషన్ కమిషన్ ఏర్పాటు వంటి పనులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శనం.ఇక, ఎస్సీ వర్గీకరణ డిమాండ్ ఈనాటిది కాదు. మూడు దశాబ్దాల పోరాటం. అనేక మంది దళితులు తమ హక్కుల కోసం అసువులుబాసిన సందర్భం. అందుకే న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండేందుకు రేవంత్ సర్కార్ అనేక చర్యలు తీసుకుంది. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చైర్మన్‌గా, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, సీతక్క తదితరులతో కలిపి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశారు. కేబినెట్ సబ్ కమిటీ ఎస్సీ ఉపకులాల్లోని పరిస్థితులను అధ్యయనం చేసేందుకు పంజాబ్, హర్యానా, తమిళనాడు లాంటి రాష్ట్రాల్లో పర్యటించింది. అనేక సమావేశాల తర్వాత ఎస్సీ వర్గీకరణ కోసం ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని సూచించింది. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయడంలో భాగంగా జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్‌తో ఏక సభ్య కమిషన్ 2024 అక్టోబర్ 11న ఏర్పాటైంది. ఈ కమిషన్ రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాల్లో పర్యటించింది. మొత్తం 8,681 విజ్ఞప్తులు అందాయి. అన్నింటినీ కూలంకషంగా పరిశీలించి ఎస్సీలలోని 59 కులాలకు న్యాయం జరిగే విధంగా కమిషన్ గ్రూప్ 1, 2, 3 కేటగిరీలుగా విభజించి అనేక అంశాలను పొందుపరిచి సిఫార్సులు రాష్ట్ర ప్రభుత్వానికి అందించింది. గ్రూప్%-%1 కింద సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అత్యంత వెనుకబడిన 15 కులాలను చేర్చింది. ఎస్సీల్లో వీరు 3.288 శాతం, వీరికి ఒక శాతం రిజర్వేషన్ కల్పించాలని సిఫార్సు చేసింది. గ్రూప్%-%2లో మధ్యస్థంగా రిజర్వేషన్ల ఫలాలు పొందిన 18 కులాల్లోని 62.74 శాతం మందికి 9 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, గ్రూప్ 3లో రిజర్వేషన్ల ప్రయోజనం పొందిన 26 కులాలకు చెందిన 33.96 శాతం మందికి 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొంది. ఈ మూడు గ్రూపుల్లో ఉద్యోగాల భర్తీకి అర్హులు లేకపోతే క్యారీ ఫార్వర్డ్ అవుతాయి. కమిషన్ సూచించిన నాలుగు సిఫార్సుల్లో మూడింటికి పచ్చజెండా ఊపిన రేవంత్ సర్కార్.. క్రీమీలేయర్ విధానాన్ని అమలుచేయాలన్న సిఫార్సులను తిరస్కరించింది. మూడు దశాబ్దాలకు పైగా సాగిన పోరాటం.. తమ జాతి హక్కుల కోసం ఉద్యమించి, జీవితాలను పణంగా పెట్టిన త్యాగధనులకు సముచిత న్యాయం జరిగింది. అంతకు ముందు సుప్రీంకోర్టులో ఎస్సీ రిజర్వేషన్ల అంశంపై వచ్చిన తీర్పులోను సీఎం రేవంత్‌రెడ్డి కీలకపాత్ర పోషించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి అనతి కాలంలోనే అన్ని వర్గాల ప్రశంసలు అందుకున్నారు. యువత కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాల్లో కాస్మోటిక్ డైట్ చార్జీల పెంపుదల, 5000 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం, రైతు కమిషన్, విద్యా కమిషన్, మహిళా కమిషన్, నూతన ఉస్మానియా దవాఖానా, చేనేత రుణమాఫీ, రైతు రుణమాఫీ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ వంటి వాటితో పాటు ఉపకులపతుల నియామకంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు అవకాశాలు, 55వేల ఉద్యోగాల భర్తీ, ఆర్‌ఆర్‌ఆర్ వంటి రోడ్ల నిర్మాణాలు, ఫ్యూచర్ సిటీ పేరుతో మరో నూతన నగర నిర్మాణం... ఇలా తన దూరదృష్టితో తెలంగాణ దళిత బహుజన బతుకులు మారటానికి కృషి చేస్తున్నారు. పది తరాలు గుర్తుండేలా రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న దళిత బహుజన సంక్షేమాలు ముమ్మాటికీ మేలుమలుపు. అందుకే మా జాతులకు సీఎం రేవంత్‌రెడ్డి దళిత బహుజన బంధువే. ఫిబ్రవరి 4 సోషల్ జస్టిస్ డేగా పాటిస్తాం.

# మహిళలకు గొప్ప వరం

- మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్
- రెండు సంవత్సరాలకు గాను ఆకర్షణీయమైన వడ్డీ రేటు
- గద్వాల్ తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు ఎల్ సైదా నాయక్




**గద్వాల జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 08(జర్నలిస్ట్ డైరీ):** జిల్లా కేంద్రంలోని ప్రధాన తపాలా కార్యాలయంలో శనివారం మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్ (యంయస్ ఎస్సి) ఖాతాకు సంబంధించిన కర పత్రాలు, గోడ పత్రికలను మహిళా ఉద్యోగి అయిన కె.కళావతి పోస్ట్మాస్టర్ గద్వాల్ హెచ్.ఓ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు సైదా నాయక్ మాట్లాడుతూ.. యం.యస్.యస్.సి ఖాతా 2023 సంవత్సరపు కేంద్ర బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త పొదుపు పథకం ప్రత్యేకంగా మహిళాల కోసం ప్రవేశపెట్టబడిందన్నారు. ఈ పథకానికి కనీస పెట్టుబడి రూ.వెయ్యి, గరిష్టంగా రూ.2 లక్షల వరకు పెట్టుబడి చేసుకోవచ్చన్నారు. ఈ పథకానికి రెండు సంవత్సరాల పెట్టుబడి గాను ప్రస్తుత ఆకర్షణమైన వడ్డీ రేటు రూ.7.5 శాతంగా ఉందన్నారు. ఈ ఖాతా మహిళలకు రక్షణ కల్పించడం కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టందని, కావున మహిళలు మార్చ్ 31 లోపు పోస్టాఫీస్ లో ఖాతాలు తెరవాలని తపాలా శాఖ మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ ప్రధాన తపాలా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేటీదొడ్డిలో బీజేపీ విజయోత్సవ సంబరాలు






**గద్వాల జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 8(జర్నలిస్ట్ డైరీ)** పదేండ్లలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆదరించి పట్టం కట్టారని కేటిదొడ్డి మండలం బీజేపీ నాయకులు అన్నారు. శనివారం వెలువడిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో దాదాపు 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ కోటపై కాషాయం పార్టీ జెండా ఎగరవేసిన నేపథ్యంలో కేటిదొడ్డి మండల కేంద్రంలో బీజేపీ నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించి, టపాసులు పేల్చారు. ఈ సందర్భంగా నేతలు, కార్యకర్తలు, స్థానికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ.. ఢిల్లీలో ప్రజలు అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపి, సమర్థ పాలన కోసం బీజేపీని గెలిపించారన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలోనూ అవినీతి, అసమర్థ పాలనతో ప్రజలను వేధిస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు సాగనంపడం ఖాయమని అన్నారు. తెలంగాణలోనూ బీజేపీ జెండా ఎగరడం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు అనిమిరెడ్డి, శ్రీపాదరెడ్డి ,భీమిరెడ్డి ,రాములు ,సూర్యకాంత రెడ్డి, కృష్ణ కాంత్, మునెప్ప,వీరేశ్, విజయ్ గౌడ్, వాచనాయక్, ఈరన్న, శంకర్ నాయక్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్ లు అప్పగింత



**గద్వాల జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 8(జర్నలిస్ట్ డైరీ)** :గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలువురు సెల్‌ఫోన్‌లు పోగొట్టుకోగ బాధితులు గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీఈఐఆర్ యాప్‌ను ఉపయోగించి సెల్‌ఫోన్‌లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. 13 సెల్‌ఫోన్‌లను రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ శనివారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలపై అవగాహన కల్పించాలి






**గద్వాల జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 8(జర్నలిస్ట్ డైరీ):** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలపై అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ (రెవెన్యూ), నర్సింగరావు(ఎల్ బి), కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ లకు తెలిపారు. శనివారం ఐడిఓసిలోని కాన్ఫరెన్స్ హాల్లో సంఘాల బలోపేతానికి సీఆర్పీ వ్యూహం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సంఘాల శక్తిని పెంచడం, సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించడం, స్థానిక సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడంలో సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ కార్యక్రమం ద్వారా కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు సంబంధిత గ్రామాలకు వెళ్లి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. గత విజయాలను పంచుకోవడం, గ్రామాల్లో తలెత్తే చిన్న సమస్యలను తక్షణమే పరిష్కరించడంలో సహాయం చేయాలన్నారు. సంఘాలలో సభ్యత్వాన్ని పెంచడంతో పాటు సభ్యుల మధ్య ఐక్యతను పెంపొందించడం వలన గ్రామాల్లో సామాజిక చైతన్యం పెరుగుతుందని అన్నారు. సంఘాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు, ఆర్థిక వనరులు పెరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడి నరసింహులు, మహిళా సంఘాల అధ్యక్షురాలు సంగీత, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి విజయం చారిత్రాత్మకం, ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు

– బిజెపి రాష్ట్ర నాయకులు కందూరి మనోహర్ రెడ్డి



**కొందుర్గు, ఫిబ్రవరి 08 (జర్నలిస్టు డైరీ):** ఢిల్లీ ఎన్నికల ఫలితాలలో బిజెపి ఘనవిజయం సాధించిన సందర్భంగా కొందుర్గు మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కందూరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. ఢిల్లీ అసెంబ్లీ ఫలితాలు అవినీతి ఆప్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటివని, అవినీతిని నిర్మూలిస్తామని అధికారంలోకి వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు కేజ్రీవాల్ పదేళ్లపాటు ఢిల్లీని పూర్తిగా దోచుకున్నాడని, ఆప్ ప్రభుత్వానికి ఢిల్లీ ప్రజలు ఘోరి కట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గుండేటి శివారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మయ్య గౌడ్, చౌదరిగూడ మండల అధ్యక్షుడు ఎదిర రాజు, సీనియర్ నాయకులు ప్రభు లింగం పటేల్, బిజెవైఎం జిల్లా నాయకులు బోయ అశోక్, బిజెపి నాయకులు సున్నాల అంజయ్య, చంద్రశేఖర్, కారుకొండ సుధాకర్, సుభాన్ రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, ఎర్ర రవి, రఘునాథ్ రెడ్డి, రాజేష్, మహేష్, చెక్కల నరేష్, రాజు యాదవ్, శీలం నరేష్, శ్రీశైలం, నరసింహులు, రామచంద్రయ్య, కార్తీక్, వెంకటేష్, విక్రం, యాదయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పౌల్ట్రీ లెజెండ్ ఎంపీ శేషయ్య 4 వ వర్ధంతి వేడుకలు



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 08 (జర్నలిస్ట్ డైరీ) :** పౌల్ట్రీ పితామహుడు, పౌల్ట్రీ లెజెండ్ మన్నవ పెద్ద శేషయ్య 4 వ వర్ధంతి సందర్భంగా పౌల్ట్రీ రైతులు ఎంపీ శేషయ్య నగర్ కమ్యూనిటీ హాల్లో నెలకొల్పిన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ కార్యదర్శి పాతూరి వెంకట రావు మాట్లాడుతూ.. షాద్ నగర్ ప్రాంతం చటాన్ పల్లి గ్రామ శివారులో 1980 లో సుమారు 120 ఎకరాలలో 100 కోళ్ల ఫారాలను ఏర్పాటు చేసి అనేక కుట్టుంబాలలో వెలుగుని నింపిన మహానుభావుడు, తన జీవితాన్నే కోళ్ల రైతుల సంక్షేమం కోసం ఉపయోగించిన మహెూన్నత వ్యక్తి అన్నారు. నీతి నిజాయితీలతో, రైతుల సంక్షేమ, పౌల్ట్రీ అభివృద్ధి కోసం నిత్యం పనిచేశారనీ, ఆయన లక్ష్యం, ఆశయాల కోసం అందరం నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ రైతులు పాతూరి సత్యనారాయణ, వసంత రావు, మలినేని శ్రీను, బంధారుపల్లి నాగేశ్వర రావు, కృష్ణ రావు, కుకుట్ల సత్యనారాయణ, ప్రభాకర్, కోటేశ్వర రావు, వెంకట రావు, పూర్ణ, నువ్వుల నాగేశ్వర్ రావు, శివమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**ఉప్పల్, ఫిబ్రవరి 08 (జర్నలిస్ట్ డైరీ):** గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన ఉప్పల్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ మెట్రో స్టేషన్ కింద సుమారు 55 సంవత్సరాల వయసు గల మగ వ్యక్తి చనిపోయి ఉన్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. చుట్టుపక్కల విచారించగా అతడు భిక్షాటన చేసి అక్కడే నివసిస్తున్నాడని తెలిసింది. అతడు బ్రౌన్ అండ్ బ్లాక్ కలర్ చెక్స్ షర్టు, బ్రౌన్ కలర్ పాయింట్ ధరించి ఉన్నాడని, మృతుడి ఒంటిపైన ఎటువంటి గాయాలు లేవని మృతదేహం డి కంపోజర్ స్థితిలో ఉందని, చనిపోయి సుమారు రెండు రోజులు అయి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతుడికి ఎవరూ లేరని తెలిసింది. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి పోలీసు వారు దర్యాప్తు చేస్తున్నారు.

## సీఎంఆర్ ఎఫ్ ఎల్ ఓసీ మంజూరి పత్రాలను పంపిణీ చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 08 (జర్నలిస్ట్ డైరీ):** పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్‌లు వరమని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీకి చెందిన మనోజ్ కుమార్ కు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.3 ఆర్థిక సహాయం మంజూరైంది. దీంతోపాటు మంజూరు పత్రాన్ని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి చరణ్ కాలనీకి చెందిన భీమరాజుకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.1.50 ఆర్థిక సాయం మంజూరైంది. దీంతో ఎల్ ఓసీ ఆయా పత్రాలను బాధిత కుటుంబాలకు పీఏసీ చైర్మెన్ అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసానిస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబయ్య, ఖాసీం, లియాకాత్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జువెలరీ షాప్ యజమానిని బురిడీ కొట్టిన భార్యాభర్తల అరెస్ట్





**ఉప్పల్, ఫిబ్రవరి 08 (జర్నలిస్ట్ డైరీ):** ఉప్పల్లో జ్యువెలరీ షాపు యజమానిని బురిడీ కొట్టించి నకిలీ బంగారం తాకట్టుపెట్టి డబ్బు తీసుకోవడమే కాకుండా యజమాని దృష్టి మరల్చి అసలు బంగారంతో ఉడాయించిన ఇద్దరు పాత నేరస్తులైన భార్యా భర్తలను ఉప్పల్ పోలీసులు అరెస్టు చేశారు.వివరాల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లా ఆలూరు మండలం వైకుంఠపురం గ్రామానికి చెందిన కావలి లక్ష్మి (35),కావలి తిరుపతి (42) అనే భార్యాభర్తలు. ఉప్పల్ లోని దేవిలాల్ జ్యువెలరీ షాపులోకి వచ్చి యజమానిని దృష్టి మరల్చి అయిదు గ్రాముల నకిలీ బంగారాన్ని తాకట్టు పెట్టి ఇరవై వేల రుపాయలు తీసుకోవడమే కాకుండా షాపులో ఉన్న పన్నెండు గ్రాముల అసలైన బంగారు లక్ష్మీదేవి డాలర్లను దొంగిలించారు. కొద్దిసేపటి తర్వాత షాపుకు చేరుకున్న యజమాని కొడుకు వారిచ్చిన బంగారాన్ని తనిఖీ చేయగా నకిలీ బంగారంగా తేలడంతో పాటు పన్నెండు గ్రాములు లక్ష్మీదేవి డాలర్లు కూడా దొంగిలించినట్లు గమనించి వెంటనే ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడు. ఉప్పల్ పోలీసులు సిసిటివి కెమెరాలు,ఇతర సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి భార్యాభర్తలు కావలి లక్ష్మి,కావలి తిరుపతిలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.2.50 విలువ జేసే ఒక అపాచీ బైక్, ఒక సెల్ ఫోన్, రూ.1.20 లక్షల నగదు స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ కు తరలించారు.


## సౌండ్ సిస్టమ్ బహుకరించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి



**రాయపర్తి,08ఫిబ్రవరి, (జర్నలిస్ట్ డైరీ):** మహిళలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి డీజే సౌండ్ సిస్టమ్ బహుకరించారు. రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండలం మైలారం గ్రామంలోని ఎస్సి కాలనీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై స్థానిక మహిళల వినతి మేరకు తన సొంత నిధులతో డీజే సౌండ్ సిస్టమ్ ఇప్పించి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి,లేతాకుల మధుకర్ రెడ్డి,లేతాకుల సుధాకర్ రెడ్డి,పాక్స్ డైరెక్టర్ గబ్బెట యాకయ్య,పార్టీ ముఖ్య నాయకులు సంధి దేవేందర్ రెడ్డి,ఎల్లస్వామి గబ్బెట కొమురయ్య,గూడెల్లి వెంకటయ్య,గాడిపెల్లి రాములు,చిర్ర దర్గయ్య,రవి నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

- -భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు భజనలు
- -విష్ణు సహస్రనామ పారాయణ మండలి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం
- -భక్తులకు అన్నదానం చేసిన ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 08 (జర్నలిస్ట్ డైరీ)** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో భీష్మ ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు ఆధ్వర్యంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ మండలి షాద్నగర్ ఆధ్వర్యంలో దేవాలయ ఆవరణలో 41 సార్లు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ చేశారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రధాన అర్చకులు రఘుపతిరావు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావును దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విష్ణు సహస్రనామ పారాయణ మండలి సభ్యులు నక్క నరసింహులు యాదవ్, ఆదిరాల కలమ్మ, శంకరయ్య, భూపాల్ రెడ్డి, పరశురాం, శ్రవణ్ కుమార్, భజన భక్త బృందం సభ్యులు వసంత రావు, అన్నారం రఘు గౌడ్, రాఘవేందర్ గౌడ్, గడ్డమీది రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, రఘునందన్ రెడ్డి, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎనీ టైమ్.. ఎనీ సెంటర్ రెడీ

- -సింగిల్ గానే వస్తా.. మీరు ఎంతమందైనా చర్చకు రావచ్చు!-
- - కాంగ్రెస్ సవాల్ ను స్వీకరించిన బీఆర్ఎస్ నాయకుడు రాజావరప్రసాద్
- -మీడియా సమక్షంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు నేను సిద్ధం
- -కాంగ్రెస్ పార్టీది రౌడీ రాజకీయం
- -వాళ్ళు దేహశుద్ధి చేస్తే తాను ప్రజల కోసం అన్నింటికీ సిద్ధమే



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 08 (జర్నలిస్ట్ డైరీ)** నేను ఒక్కడినే వస్తా... మీరెంత మందైనా అభివృద్ధిపై చర్చకు రండి అంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు షాద్ నగర్ బీఆర్ఎస్ నేత రాజా వరప్రసాద్ కాంగ్రెస్ నాయకుల సవాల్ ను స్వీకరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల్లో జరిగిన అభివృద్ధి గురించి చర్చించడానికి తాను లెక్కలతో సహా మీ ముందుకు వచ్చేందుకు సిద్ధమని శనివారం ప్రకటించారు. సమయం వేదిక కాంగ్రెస్ పార్టీ నిర్ణయించాలని తాను ఒకడిని మాత్రమే అన్ని లెక్కలతో సహా వస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంతమంది అయినా రావచ్చని పిలుపునిచ్చారు. అధికారం ఉందని ఇష్టారీతిన మాట్లాడడం సరికాదని ప్రజలు అన్ని గమనిస్తున్నారనే సోయితో మాట్లాడాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీది మొదటి నుండి రౌడీ రాజకీయమేనని అన్నారు. వాస్తవాలు ప్రతిబింబించే విధంగా మీడియా సమావేశాల్లో వాక్ స్వాతంత్రం ద్వారా తన పై వచ్చిన ఆరోపణలను ఖండించి వాస్తవాలు ఏ విధంగా ఉన్నాయో తెలియజేస్తే దానికి తనపై దాడిచేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుందని రాజా వరప్రసాద్ అన్నారు. దేహశుద్ధి అంటే అర్థం అందరికీ తెలుసని దానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రజల కోసం అన్ని భరిస్తానని ప్రజల ప్రాంత అభివృద్ధి కోసం తన ప్రాణం పోయినా పర్వాలేదని రాజా వరప్రసాద్ స్పష్టం చేశారు. సోయి తప్పి ప్రతిపక్షాలను బెదిరిస్తే ప్రజలు ఊరుకోరని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీతో అభివృద్ధిపై చర్చ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఒంటరిగానే వస్తానని 13 నెలల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధితో వారు కూడా రావాలని కోరారు. తన ఆరోపణలపై సంబంధంలేని కొందరు బచ్చగాళ్లతో మాట్లాడిస్తున్నారని రాజా వరప్రసాద్ ధ్వజమెత్తారు. ఇప్పటికే ఎక్కడినుండి బెదిరింపులు రావాలో అక్కడి నుండి తనకు బెదిరింపులు కూడా వచ్చాయని ఎవరినో అడ్డం పెట్టుకొని ఇలాంటి బెదిరింపులు చెస్తే తను భయపడబోనని ఎక్కడ ఏ విచారణకైనా తన సిద్ధంగానే ఉన్నానని తెలిపారు. తను చర్చకు సిద్ధమని వేదిక, సమయం చెప్పాలని కాంగ్రెస్ నాయకులను కోరారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణ అభివృద్ధికి కనీస కేటాయింపులు లేకపోవడం అన్యాయం



**కేసముద్రం, ఫిబ్రవరి 8, (జర్నలిస్ట్ డైరీ):** అంబేద్కర్ సెంటర్లో ఎం సిపిఐ యు-ఆర్ఎంపిఐ కమ్యూనిస్టు కోఆర్డినేషన్ జాతీయ కమిటీల పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 50 లక్షల 65 వేల కోట్ల రూపాయల కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కనీస కేటాయింపులు లేకపోవడం అన్యాయం అంటు ఎం సిపిఐ యు-ఏఐసిటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్షపూరిత ప్రజావ్యతిరేక కేంద్ర బడ్జెట్ అన్నారు.రాష్ట్ర విభజన హామీల ప్రకారం బయ్యారంలోని ఉక్కు కర్మాగారం ఏర్పాటు కొరకు నిధులు కేటాయించకపోవడం ఏమిటని ఆయన అన్నారు.సంపన్నులకు పన్ను రాయితీలు ఇచ్చి పేద, మధ్యతరగతి సామాజిక వర్గాలపై పరోక్ష పన్నుల భారం పడినదని ఆయనఅన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకానికి అదనంగా నిధులు కేటాయించలేదని ,ధరల పెరుగుదల జిఎస్టి పెంపుదలతో అనేక ఇబ్బందులు పడుతున్న కార్మిక వర్గాన్ని ఈ బడ్జెట్ విస్మరించిందని ఆయన అన్నారు.మొత్తం తెలంగాణ సమాజం కు వ్యతిరేకంగా ఉండబడిన ఈ బడ్జెట్ ను సవరించాలని తెలంగాణ జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు వచ్చే విధంగా తెలంగాణ రాష్ట్రం నుండి ఉండబడిన 8 మంది బీజేపీ ఎంపీలలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఇద్దరు కేంద్ర మంత్రులుకేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్ర అభివృద్ధికి అధిక నిధులు తెచ్చే విధంగా కొట్లాడాలని ఆయన కోరారు.లేనియెడల కేంద్ర ప్రభుత్వంపై ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు.ఈనాటి ఈనిరసన కార్యక్రమంలో పాల్గొన్న వారు బొల్లోజు రామ్మోహన చారి,ధారావత్ రమేష్,నేరడ వీరస్వామి,గుగులోత్ రాజు,వేల్పుల వెంకన్న,గుగులోత్ లక్ష్మణ్,గంద్రకోటి యాకయ్య,బోడ వీరన్న,సాంబ తదితరులు పాల్గొన్నారు.

# కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు





-భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు
-సీపీ సుధీర్ బాబు

**మేడ్చల్ - మల్కాజ్ గిరి బ్యూరో, ఫిబ్రవరి 08 (జర్నలిస్ట్ డైరీ):** త్వరలో ప్రారంభం కానున్న కీసరగుట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, ప్రశాంతంగా జరిగేందుకు తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యలు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చేయాల్సిన బందోబస్తు ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు నేరేడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ, వైద్యం, రోడ్లు, భవనాలు, మున్సిపల్, దేవాదాయ శాఖల నుండి సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ.. బ్రహ్మోత్సావాల సమయంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండడం వల్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, వీఐపీలతో పాటు సాధారణ భక్తులకు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మహిళా భక్తులు, పిల్లలు, వృద్ధుల కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్య బృందం అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజల సౌకర్యార్థం డాక్టర్ల బృందంతో పాటు అంబులెన్సును, బీపీ షుగర్ వంటి వాటితో పాటు ఇతర అత్యవసర మందులు కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. సురక్షితమైన తాగునీరుతో పాటు వేసవి తాపానికి కొందరు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంది కాబట్టి ఓఆర్ఎస్ ప్యాకెట్లు విస్తృతంగా అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుధ్య ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని, మహిళల కోసం ప్రత్యేకంగా మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేసేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. కీసర బ్రహ్మోత్సవాలు జరిగే ప్రాంతంలో మద్యపానం మరియు అమ్మకం రెండిటి నిషేధాన్ని అధికారులు సక్రమంగా అమలు చేయాలని, గుట్ట ప్రాంతంలో ప్రాణాంతకమైన పాములు సంచరించే అవకాశం ఉంది కాబట్టి పాములు పట్టే వాళ్లను, ఆలయ సమీపంలోని చెరువు వద్ద కొందరు భక్తులు ప్రమాదవశాత్తు చెరువులో పడే అవకాశం ఉంది కాబట్టి గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని సూచించారు. ట్రాఫిక్ అధికారులు భారీ సంఖ్యలో వచ్చే వివిధ రకాల వాహనాలను క్రమపద్ధతిలో పార్కింగ్ చేయడానికి ఏర్పాట్లు చేయాలని, తగిన సంఖ్యలో బారికేడ్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, డ్రంకెన్ డ్రైవింగ్ టెస్టులు నిర్వహించాలని సూచించారు. ఆలయ ప్రాంగణంలో అన్ని వైపులా సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, కమాండ్ కంట్రోల్ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ ఉండాలని, మహిళా భక్తుల రక్షణ కోసం షీ టీం బృందాలు కూడా విధుల్లో ఉండాలని పేర్కొన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ సేఫ్టీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసే లైట్ల వైరింగ్ వ్యవస్థ వల్ల విద్యుత్ షాక్ వంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారీసంఖ్యలో భక్తులు దైవదర్శనం కోసం వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి డిసిపి పివి పద్మజ, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి.నరసింహారెడ్డి, డిసిపి అడ్మిన్ ఇందిర, డిసిపి ఎస్ఓటి రమణారెడ్డి, డీసీపీ ట్రాఫిక్ మల్లారెడ్డి, డిసిపి శ్యామ్, డీసీపీ సైబర్ క్రైమ్స్ నాగలక్ష్మి, అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన వసతుల కల్పనకు చొరవ







బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ఆకస్మిక తనిఖీలు
రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 08 (జర్నలిస్ట్ డైరీ):** ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన వసతులు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు. శనివారం గండిపేట మండలం నార్సింగిలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించి వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. పిల్లలకు స్వచ్ఛమైన రుచికరమైన ఆహారం అందించాలని, పదార్థాలను సిద్ధం చేయాలని ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డైనింగ్ హాల్, క్లాస్ రూమ్ లు, పరిసరాలు, స్టోర్ రూములో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయలు, ఇతర సరుకులను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందుతుందా అని ఆరా తీశారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్నా సమాధానాలు చెబుతూ విద్యా బోధనలు అందించాలని అధ్యాపకులకు, ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున సిలబస్ పూర్తి చేసి పునఃశ్చరణ తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పదవ తరగతిలో నూటికి నూరు శాతం విద్యార్థులందరూ అత్యుత్తమ గ్రేడ్లతో ఉత్తీర్ణత సాధించాలని, ఈ మేరకు ఉపాధ్యాయులు శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

**మహబూబాబాద్ (జర్నలిస్ట్ డైరీ):** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఎస్సీలు ఏ బి సి వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించినందుకు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎస్సీలను చిన్నచూపు చూశారని అంతే కాకుండా దళితులకు ప్రాధాన్యత లేకుండా చేశారని కానీ మా ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీలకు దళితులకు పెద్దపీట వేస్తుందని అంతేకాకుండా వారు అన్ని విధాల అభివృద్ధి చెందాలని ఎస్సీల ఎబిసి వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో



ఆమోదపరిచిన మా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు. మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆధ్వర్యంలో ఒక సబ్ కమిటీ ఏర్పాటు చేసింది దళితులకు న్యాయం జరగాలి అదేవిధంగా దళిత కులాలు సామాజిక న్యాయం ప్రాతిపదికను ఏ కులాలకు ఏ మతాలకు మనం వ్యతిరేకం కాదు కేవలం సామాజిక న్యాయం జరగాలని ఉద్దేశంతోనే ఎస్సీ కార్పొరేషన్ బిల్లు ప్రవేశపెడుతున్న సిఎం రేవంత్ సర్కార్ ఎస్సీ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని వారిని అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలని సంకల్పంతో మా ప్రభుత్వం వారికి అన్ని విధాల కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి, దళిత సంఘాల నేతలు, జిల్లా నాయకులు, మండల నాయకులు , జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు





**గద్వాల జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 8(జర్నలిస్ట్ డైరీ)** హిజ్రాలు బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని గద్వాల సీఐ టి.శ్రీను హెచ్చరించారు. గద్వాలలో జరిగే శుభకార్యాలు, గృహప్రవేశాలు వేడుకలు, హెూటల్లు, షాపింగ్ మాల్స్, షోరూమ్ ప్రారంభోత్సవాలలో హిజ్రాలు వేలకు వేలు డిమాండ్ చేస్తూ బలవంతపు వసూళ్ల చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు గద్వాల సీఐ టి.శ్రీను ఆద్వర్యంలో పోలీసులు హిజ్రాల బలవంతపు వసూళ్ల మీద, వేధింపుల మీద దృష్టిపెట్టారు. శనివారం గద్వాల సీఐ కార్యాలయంలో... హిజ్రాలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. శుభకార్యాల్లో వారి ఇష్టంతో ఎంతోఅంత ఇస్తే తీసుకోవాలి కానీ.. వారి ఇంట్లో పిల్లల్ని, బంధువులను భయభ్రాంతులకు గురి చేసి వెకిలి చేష్టలు చేసినా.. పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసినా కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని సీరియస్ గా వార్నింగ్ ఇచ్చారు. రోడ్డు మీద వాహనదారుల వద్ద బలవంతపు వసూళ్లకు పాల్పడకూడదన్నారు. హిజ్రాలు సమాజంలో గౌరవ పదంగా బ్రతకాలన్నారు. బతకడానికి ఎలాంటి అవకాశాలున్నాయో వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గద్వాల టౌన్ ఎస్ఐ కళ్యాణ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన

పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



**న్యూస్,మిర్యాలగూడ ,08 ఫిబ్రవరి(జర్నలిస్ట్ డైరీ):** శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. శనివారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో దామరచర్ల మండలం వాచ్యతండా గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణరెడ్డి,చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి,నల్లమోతు సాంబశివరావు,ఆంగోతు హాతిరాం నాయక్, లావూరి మేగ్య నాయక్,కుందూరు వీర కోటిరెడ్డి, లావూరి శ్రీను నాయక్,పెద్ద కోటిరెడ్డి,సోమ సైదిరెడ్డి, మాలావత్ రవీందర్ నాయక్,వెంకటేశ్వర్లు నాయక్, బుల్లెట్ ఆనంద్,సూర్యా నాయక్,రఫీ,ఫయాజ్ నాగుల్ మీరా,తదితరులు ఉన్నారు.

# శిల్పి కళాకారుడు మార్త సోమయ్యకు పరామర్శ....



**వరంగల్ టౌన్,ఫిబ్రవరి 8, (జర్నలిస్ట్ డైరీ):** కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన శిల్పి కళాకారుడు మార్త సోమయ్య కు ఇటీవల శస్త్ర చికిత్స జరిగినందున శనివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని తెలిపారు. డాక్టర్ చే మెరుగైన వైద్యం సేవలు తిసుకొని అరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బిఅర్ఎస్ పార్టీ 19వ డివిజన్ యూత్ అధ్యక్షుడు చిలువేరు పవన్ 20వ డివిజన్ అధ్యక్షుడు ఇక్బాల్, సినియర్ నాయకులు కుసుమ సారాంగపణి,మార్త భాస్కర్,ముల్క సురేష్,లడ్డు, సురేష్,కిషోర్,రవి కుమార్, యోగి తదితరులు పాల్గొన్నారు.

## భోజనం రుచి చూసిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)



**మహబూబాబాద్ (జర్నలిస్ట్ డైరీ):**
శనివారం నాడు మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, మహబూబాబాద్ పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ బాలుర వసతి గృహం లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు, ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక పరిసరాలను గమనిస్తూ విద్యార్థులకు అందిస్తున్న భోజనమును రుచి చూశారు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం స్వచ్ఛమైన నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు, అదనపు కలెక్టర్ వెంట స్థానిక ఎమ్మార్వో భగవాన్ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఉన్నారు.

## పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని మున్సిపల్ అధికారికి వినతిపత్రం అందచేత

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 08 (జర్నలిస్ట్ డైరీ):**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీలో 16వ వార్డులో పెండింగ్లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత అధికారికి సమస్యలపై వినతి పత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ రియాజ్,డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి సాజిద్,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండి నేహాల్,ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మసూద్,డివైఎఫ్ఐ నాయకులు షాహిద్,డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి

**-డీఎస్పీ కె.శివరాం రెడ్డి**



**నల్గొండ ఆర్సీ, 8 ఫిబ్రవరి (జర్నలిస్ట్ డైరీ):**
యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని డీఎస్పీ కె.శివరాం రెడ్డి సూచించారు. నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశానుసారం మిషన్ పరివర్తన్- యువతేజం కార్యక్రమంలో భాగంగా, నల్లగొండ 1 టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి కాలేజీ గ్రౌండ్ లో నిర్వహించిన కబడ్డీ పోటీలలో గెలిచిన జట్లకు బహుమతి ప్రధాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.ఎస్.పి కె శివరాం రెడ్డి హాజరై మాట్లాడుతూ, గత మూడు రోజులుగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ వార్డుల నుండి వచ్చిన కబడ్డీ టీములు ఎంతో ప్రతిభ కనబరిచి ఆడడం జరిగిందని,శనివారం జరిగిన ఫైనల్స్ మ్యాచ్ లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని అలవాటు చేసుకోవాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరు ఈ క్రీడలను అలవాటుగా మార్చుకోవడం వల్ల మానసికంగా, శారీరకంగా దృఢంగా అవుతూ వారి దైనందిక జీవితంలో అద్భుత విజయాలను పొందుతారని సూచించారు.క్రీడల వలన మానసిక ఒత్తిడి నుండి బయట పడవచ్చు అని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండడానికి సూచించారు. ఫైనల్స్ మ్యాచ్లో గెలిచిన ఓల్డ్ సిటీ బాయ్స్ టీం కి మొదటి బహుమతి, రెండవ ప్రైస్ కెపీఎం బాయ్స్, మూడవ బహుమతి ఖాతాల్గుడా టీం కి మరియు బెస్ట్ ప్లేయర్స్ కి అవార్డులు అందజేశారు.
ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు శంకర్, సందీప్, సైదులు, ఏ ఎస్ ఐ వెంకటయ్య, సిబ్బంది షకీల్, శ్రీకాంత్, అలాగే ఫిజికల్ కోచ్ లు గిరిబాబు, సత్యనారాయణ, బాలు, హలీం, నాగరాజు, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో బిజెపి శ్రేణుల సంబరాలు

**కూసుమంచి ఆర్సీ, 8ఫిబ్రవరి, (జర్నలిస్ట్ డైరీ):**
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి మోడీ నేతృత్వంలో ఘన విజయం సాధించిన సందర్భంగా కూసుమంచి మండల కేంద్రంలో జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి,స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గుండా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే తెలంగాణా రాష్ట్రం లోని జరగబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి మెజారిటీ సీట్లు సాధిస్తుందని అన్నారు. అదేవిధంగా తర్వాత జరగబోవు తెలంగాణా



శాసనసభ ఎన్నికలలో కూడా బిజెపి ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బెల్లం మురళి,గడ్డం వెంకటేశ్వర్లు, కొత్త శ్రీనివాసరెడ్డి, మంద చంద్రశేఖర్ గౌడ్,బద్దం వెంకటరెడ్డి,పిట్టల వేణు, గుండ విజయపాల్ రెడ్డి,కూరపాటి నరేష్,తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s. SRI DIVYA PRINTERS, Plot No.33 & 34, 2nd Floor, Vasthu Colony, LB. Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10, Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana -500035. RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465.